# మాస్టర్ మైండ్స్‌తో వీఐటీ(ఏపీ) ఎంవోయూ

తుళ్ళూరు, న్యూస్‌టుడే: వీఐటీ (ఏపీ) విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ బిజినెస్ (వీఎస్‌బీ), మాస్టర్ మైండ్స్ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు వైస్ ఛాన్సలర్ డా. ఎస్వీ కోటారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల బిజినెస్ స్కూల్‌లో డిగ్రీ చదివే విద్యార్థులకు సీఏ ఫౌండేషన్‌తో పాటు ఇంటర్ పూర్తిచేసే వెసులుబాటు కలుగుతుందని చెప్పారు. అంతేగాకుండా బీకాం (ఫైనాన్స్) గ్రాడ్యుయేట్లకు అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వీఐటీ (ఏపీ) విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. సీఎల్వీ శివకుమార్, స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డా. ఎస్ జయవేలు తదితరులు పాల్గొన్నారు.